క్లుప్తంగా

మామిడి తోటలను పరిశీలించిన జెడ్పీ చైర్మన్

పాణ్యం: మండల కేంద్రం పాణ్యంలోని మామిడి తోటలను జెడ్పీ చైర్మన్ ఎర్రబోతులు పాపిరెడ్డి పరిశీలించారు. శనివారం రైతు దినోత్సవం సందర్భంగా గ్రామానికి చెందిన రైతు గోపిక్రిష్టారావు తోటలోని మామిడి సాగును పరిశీలించారు. రైతు గోపిక్రిష్టారావు నిర్వహిస్తున్న జయపార్క్అండ్ అర్చర్డ్స్‌ను సందర్శించారు. సేంద్రియ ఎరువుల తయారీ, తయారైన ఉత్పత్తుల వివరాలపై ఆరా తీశారు.

పాఠశాలలు తనిఖీ చేసిన డీఈఓ



పోలకల్ జెడ్పీ హైస్కూల్లో ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డీఈఓ రంగారెడ్డి

సి.బెళగల్: స్థానిక, పోలకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం డీఈఓ రంగారెడ్డి తనిఖీ చేశారు. విద్యార్థులు తీసుకున్న జేవీకే కిట్ల బయోమెట్రిక్ అథెంటికేషన్ పెండింగ్‌లో ఉండటంతో ఆయన ప్రత్యేక క్యాంప్‌లను నిర్వహించి పూర్తి అయ్యేలా చూడాలని మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులను ఆదేశించారు. హెచ్ఎం రమా, ఉపాధ్యాయులతో చర్చించారు. డీఈఓ వెంట ఎంఈఓ – 2 ఆదాముబాషా, సీఆర్పీలు ఉన్నారు.

ఉపాధి పథకం పేదలకు వరం



పంచలింగాలలో ఉపాధి కూలీలతో సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరాముడు

కర్నూలు (న్యూటౌన్): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేద ప్రజలకు వరంలాంటిదని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరాముడు అన్నారు. శనివారం కర్నూలు మండలం పంచలింగాల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి చట్టం ఉండడంతో కరువు కాలంలో పేదలకు నాలుగు మెతుకులు అన్నం దొరుకుతుందని అన్నారు. 100 రోజులు పూర్తయిన కూలీలకు 200 రోజులు పనులు కల్పించాలని కోరారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కార్యదర్శి రాజు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

గ్యాస్‌ను ఉచితంగా సరఫరా చేయాలి

కర్నూలు(రూరల్): ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు పెరిగిన గ్యాస్ ధరల దృష్ట్యా ప్రభుత్వమే ఉచితంగా గ్యాస్ సిలిండర్లను సరఫరా చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.

వెంకటరమణ కాలనీలో అగ్ని ప్రమాదం

కర్నూలు (రూరల్): నగరంలోని వెంకటరమణ కాలనీలో వెంకటేశ్వర స్వామి ఆలయం లైన్‌లో శనివారం గుజిరీ దుకాణంలో అగ్ని ప్రమాదం సంభవించింది. షాప్ నిర్వాహకుడు జబ్బార్ గుర్తించి వెంటనే అగ్ని మాపక శాఖ సిబ్బందికి సమాచారం అందించాడు. జిల్లా అగ్నిమాపక శాఖాధికారి అవినాష్ జయసింహ తన సిబ్బందితో అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో షెడ్, సామగ్రి పూర్తిగా కాలిపోయి దాదాపు రూ.4.50 లక్షల నష్టం జరిగిందని, ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

బీటీఆర్ నగర్‌లో షార్ట్ సర్క్యూట్

కర్నూలు(రూరల్): స్థానిక బీటీఆర్ నగర్‌లో షార్ట్ సర్క్యూట్‌తో దాదాపు 40 ఇళ్లల్లో ఫ్యాన్లు, టీవీలు, ఫ్రిడ్జ్‌లు కాలిపోయాయి. ఈ ఘటనలో దాదాపు రూ.20 లక్షల నష్టం జరిగినట్లు బాధి తులు వాపోతున్నారు. వెంటనే విద్యుత్ శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

విద్యుత్ స్తంభం పడి మహిళకు గాయాలు

నందవరం : మండల పరిధిలోని జోహారాపురం గ్రామంలో విద్యుత్ స్తంభాలు విరిగిపడి మహిళ లలితకు తీవ్ర రక్త గాయాలయ్యాయి. శనివారం గ్రామంలోని ఎంపీయూపీ స్కూల్ పక్కన ఉన్న కాలనీలో నాగిశేషిరెడ్డి ఇంటి వద్ద పాత విద్యుత్ స్తంభం ఉంది. దాని తొలగించాలనే ఉద్దేశంతో మూడు రోజుల క్రితం కొత్త విద్యుత్ స్తంభాన్ని పాతారు. అనంతరం విద్యుత్ కనెక్షన్ ఇచ్చారు. ఇంటి ముందు ఉన్న పాత విద్యుత్ స్తంభం విరిగి తీగలపై పడటంతో కొత్త స్తంభం విరిగి అక్కడే ఉన్న లలిత తలపై పడింది. దీంతో ఆమె తలకు తీవ్ర గాయమైంది. హుటాహుటిన ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు పరీక్షించి మెరుగైన చికిత్స కోసం వైద్యులు కర్నూలుకు రెఫర్ చేశారు.

గోరుకల్లు సృష్టికర్త వైఎస్సార్

- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి
- ఘనంగా మహానేత జయంతి వేడుకలు



పాణ్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే రాంభూపాల్‌రెడ్డి తదితరులు

పాణ్యం: గోరుకల్లు రిజర్వాయర్ సృష్టికర్త దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డేనని పాణ్యం ఎమ్మెల్యే రాంభూపాల్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాటసాని మాట్లాడుతూ కృష్ణాజలాలతో సీమలోని మెట్ట భూములు సాగులోకి వచ్చాయంటే వైఎస్సార్ చలువేనన్నారు. ఆనాడు ఆయన తీసుకొచ్చిన జలయజ్ఞంతో వందల ప్రాజెక్టులు ప్రాణం పోసుకున్నాయన్నారు. గోరుకల్లు జలాశయం నుంచి నాలుగు జిల్లాలకు తాగు, సాగు నీరు అందుతుందన్నారు. వ్యవసాయానికి 9గంటలు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత వైఎస్సార్‌కే దక్కుతుందన్నారు. ప్రతి పేదవాడికి కూడా కార్పొరేట్ వైద్యం అందాలని ఆరోగ్యశ్రీ, ఉన్నత విద్య అభ్యసించాలని ఫీజురీయింబర్స్‌మెంట్ వంటి మహత్తర పథకాలను ప్రవేశపెట్టి అందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో జెట్పీటీసీ మాజీ సభ్యుడు సద్దల సూర్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు, కరుణాకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ పాలం చంద్రశేఖర్‌రెడ్డి, కో–ఆప్షన్ సభ్యులు జాకీర్ ఉసేన్, చందమామ బాబు, సుబ్బరాయుడు, పుల్లయ్య, గురురాజారావు, క్రిష్ణమూర్తి, బొజ్జన్న, సుధాకర్, కొణిదేడు ఎంపీటీసీ సభ్యుడు రవిరెడ్డి, వడ్డుగండ్ల రాముడు, ఎల్లగౌడ్, చిన్నోడు, ఉసేన్‌బాషా, టైలర్ బాషా తదితరులు పాల్గొన్నారు.



గడివేములలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

- గడివేముల: దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతిని మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో జరిగిన వేడుకల్లో జెడ్పీటీసీ సభ్యుడు ఆర్‌బీ చంద్రశేఖరరెడ్డి పాల్గొని వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహానేత జయంతి వేడుకల్లో ఎంపీపీ నాగమద్దమ్మ, ఎంపీటీసీ వంగాల మహేశ్వరరెడ్డి, సర్పంచ్ కత్తి తులషమ్మ, ఉపసర్పంచులు బాలచెన్ని, శివానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ వైఎస్సార్ అగ్రిటెస్టింగ్ ల్యాబ్ ప్రారంభం



వైఎస్సార్ అగ్రిటెస్టింగ్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

అన్ని సేవలూ రైతుల ముగింటకే తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ల్యాబ్‌లో ఎరువులు, పురుగు మందులతో పాటు భూసార పరీక్షలు చేయనున్నారన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వైఎస్సార్ పంటల బీమా పథకం కింద మంజూరైన చెక్కును రైతులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలానికి రూ.19,76,65,460 నిధులు మంజూరయ్యాయన్నారు. అలాగే వివిధ కారణాలతో మరణించిన పాడి పశువులకు మొదటి దఫా బీమా కింద రూ.40 లక్షలు జమ కాగా మరో రూ.కోటి జమ కానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉసేన్‌బీ, సర్పంచ్ మేకల పల్లవి, రాజన్న, బాబు, శివారెడ్డి, శేషిరెడ్డి, పాణ్యం –4 ఎంపీటీసీ లక్ష్మీబాయ్, సర్పంచ్ ఎల్ల క్రిష్టయ్య, పశుసంవర్ధక శాఖ ఏడీ కమలాకర్, ల్యాబ్ అధికారి ఉషారాణి, ఏఓ జయప్రకాష్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, సుబ్బరాయుడు, పుల్లయ్య, శరభయ్య పాల్గొన్నారు.

ఓర్వకల్లులో



ఓర్వకల్లులో కేకు కట్ చేస్తున్న వైఎస్ఆర్‌సీపీ నాయకులు

ఓర్వకల్లు: వైఎస్సార్ జయంతిని మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి జెడ్పీటీసీ సభ్యులు రంగనాథ్‌గౌడు, సింగిల్ విండో చైర్మన్ బి.చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు షాకిరున్నిసా, సచివాలయాల మండల కన్వీనర్ లోటర్ బాషా, నాయకులు శంకర్‌రెడ్డి, ఎం.చంద్రశేఖర్‌రెడ్డి, చెన్నకేశవస్వామి ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ వాసుదేవరెడ్డి, నాగలింగేశ్వరెడ్డి, రాజమోహన్‌రెడ్డి, క్రిష్టఫార్, జగదీష్, నాగేశ్వరరావు, వెంకటరామిరెడ్డి, మైనార్టీ నాయకులు ఇబ్రహీమ్, బషీర్‌మియా తదితరులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు.

- హుసేనాపురం గ్రామంలో వైఎస్సార్ చిత్రపటానికి సింగిల్ విండో చైర్మన్ నాగతిరుపాలు, కాల్వబుగ్గ ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ గుర్రాల చెన్నారెడ్డి, నాయకులు గోపా రామమోహన్ రెడ్డి, జికె వెంగన్న, గోపా సుబ్బారెడ్డి, రామిరెడ్డి, రామేశ్వరరెడ్డి, మాజీ సర్పంచు చిన్న అయ్యన్న, వార్డు సభ్యులు నన్నూరు మద్దిలేటి, బొగ్గుల రంగడు, మద్దయ్య, సుబ్బయ్య, యాగంటి, నాగేషులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

కల్లూరు: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్థసారథి నగర్ పార్కులో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనరసింహ పూలమాల వేసి, నివాళులర్పించారు. నాయకులు బాలస్వామి, పఠాన్ హబీబ్ ఖాన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సి.బెళగల్‌లో..



సి.బెళగల్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న ఎంపీపీ బొంతల మునెప్ప, నాయకులు



సి.బెళగల్‌లో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మురళీకృష్ణ



సి.బెళగల్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న స్టూడెంట్ యూనియన్ నాయకులు

సి.బెళగల్: వైఎస్సార్ జయంతిని మండలంలో వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఎంపీపీ బొంతల మునెప్ప, జేసీఎస్ మండల కన్వీనర్ సీబీ తులసీరెడ్డి, కర్నూలు మార్కెట్ యార్డు డైరెక్టర్ ఎస్ఎం బాషా, సంగాల, సి.బెళగల్ సర్పంచ్‌లు హనుమంతు, పాండురంగన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు మద్దిలేటి, హారున్, సూర్యచంద్ర స్థానిక వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

- మాజీ ఎమ్మెల్యే మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణా సంచా పేల్చి వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించుకున్నారు. అనంతరం వైఎస్సార్ విగ్రహానికి మురళీకృష్ణ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో బాలకృష్ణ, నరసింహుడు, గోరంట్ల పాల్గొన్నారు.
- వైఎస్సార్ స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రెడ్డిపోగు ప్రశాంత్, వైస్ ప్రెసిడెంట్ మణిరెడ్డి, సి.బెళగల్, కోడుమూరు మండలాల అధ్యక్షులు నబిరసూల్, జగదీష్ తదితరులు వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు.

రైతు పక్షపాతి వైఎస్సార్

- కర్నూలు ఎంపీ సంజీవ్‌కుమార్, కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్



కోడుమూరులో వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న ఎంపీ డా.సంజీవ్‌కుమార్, ఎమ్మెల్యే డా.సుధాకర్

కోడుమూరు/రూరల్: రైతు పక్షపాతి మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్‌కుమార్ అన్నారు. వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని శనివారం కోడుమూరులో వైఎస్సార్ విగ్రహానికి కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్‌తో కలిసి కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్‌కుమార్ పాలాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం వైఎస్సార్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. వందేళ్లయినా ఆయనను ప్రజలు మరువరన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారంజక పాలన అందిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ ప్రతి పేదవాడి గుండెల్లో వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. వైఎస్సార్ ఆశయాలకు అనుగుణంగా జగనన్న.. నవరత్నాలు పథకాలతో నిత్యం ప్రజాసంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ భీమిరెడ్డి, సర్పంచులు బాలక్రిష్ణ, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్‌యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు లాయర్ ప్రభాకర్, సులేమాన్, మిన్నెల్ల, సోమశేఖర్, ఏకాంబరం తదితరులు కోడుమూరు ఆస్పత్రిలో రోగులకు, బాలింతలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

వైఎస్సార్‌ది ప్రజారంజక పాలన

మహానేత వైఎస్సార్ ప్రజారంజక పాలనను అందించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. కోడుమూరు సొసైటీలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ జలయజ్ఞం, రుణ మాఫీ, ఆరోగ్యశ్రీ, ఫీజురీయింబర్స్‌మెంట్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన గొప్ప పాలనాదక్షుడు వైఎస్సార్ అన్నారు. ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ క్యాలెండర్‌ను అమలు చేసి పేదలకు అండగా నిలుస్తున్నారన్నారు. అనంతరం కోడుమూరు ప్రభుత్వాసుపత్రిలో జెడ్పీటీసీ సభ్యుడు రఘునాథ్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ క్రిష్టారెడ్డి, వైఎస్సార్‌సీపీ వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆదిమూలపు సతీష్ రోగులకు, బాలింతలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచు మాదులు, మాజీ ఉప సర్పంచు ప్రవీణ్‌కుమార్, స్థానిక నేతలు రమేష్‌నాయుడు, ఈశ్వర్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, సోమన్న, తేనేశ్వరరెడ్డి, చనుగొండ్ల ప్రతాప్‌రెడ్డి, మల్లారెడ్డి, శివుడు, సత్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్టాంటన్‌పురంలో..

కర్నూలు (న్యూటౌన్): స్టాంటన్‌పురంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్సార్ విగ్రహానికి కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ పాలాభిషేకం చేసి, పూలమాలే వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ2 నెహమ్యా, జెడ్పీటీసీలు ప్రసన్నకుమార్, గిరిజోన్, మౌలాలి, వ్యవసాయ సలహామండలి అధ్యక్షులు వెంకటేశ్వర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ ఎంపీటీసీ రామ్‌నాథ్‌రెడ్డి, సర్పంచ్ విద్యాసాగర్, నాయకులు వాసు, హరినాథ్‌రెడ్డి, సంపత్ కుమార్, వెంకటేశ్వర్‌రెడ్డి, మద్దిలేటి, గోపాల్, దస్తగిరి, మజీద్, ప్రసాద్, భాస్కర్ పాల్గొన్నారు.



కోడుమూరు సొసైటీలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి

గూడూరులో..



గూడూరులో వైఎస్సార్ విగ్రహానికి పూల మాల వేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్, పార్టీ కార్యకర్తలు



కె.నాగలపురంలో వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు



వైఎస్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

గూడూరు: స్థానిక పాతబస్టాండ్‌లోని వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ పాలాభిషేకం చేసి, పూల మాలలువేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మున్సిపల్ చైర్మన్ జులుపాల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్‌లు పీఎస్ అస్లామ్, బోయ లక్ష్మన్న, పట్టణ కమిటీ కన్వీనర్ జే.ఆబేలు, సచివాలయ కన్వీనర్ ఎల్.వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, నాయకులు దస్తగిరి, కిషోర్, బజారి, పత్తి రంగడు, సత్యాలు, ప్రవీణ్, చనుగొండ్ల మహేశ్వరెడ్డి, దౌల, జులకల్లు కాంతరెడ్డి, కే.నాగులాపురం నరసింహరెడ్డి, దుబాయ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గూడూరు రూరల్: మండల పరిధిలోని కె.నాగలాపురం, గుడిపాడు గ్రామాల్లో శనివారం వైఎస్సార్ జయంతిని వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కె.నాగలాపురంలోని వైఎస్సార్ విగ్రహానికి జెడ్పీటీసీ మౌలాలి, వైస్ ఎంపీపీ రాజమ్మ, గుడిపాడులోని వైఎస్సార్ విగ్రహానికి నాయకులు దుబాయ్ శీను, శేఖర్, తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు.

ప్రజా సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

కల్లూరు: ప్రజా సమస్యలు పరిష్కారించడమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్మం లక్ష్యమని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం పెద్దకొట్టాల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యేతోపాటు ఎంపీపీ బోయ శారదకు గ్రామ నాయకులు రామకృష్ణారెడ్డి, వెంకటేశ్వరెడ్డి, కో–ఆప్షన్ మెంబర్ హబీబ్, రామతిమ్మారెడ్డి, మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు ప్రజలతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. లక్ష్మీపురం వైపు ఉన్న పొలాల రస్తాను బాగు చేయాలని, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని, ఇంటి స్థలాలు మంజూరు చేయాలని గ్రామ ప్రజలు ఎమ్మెల్యేను కోరారు. ఆయా సమస్యలను సకాలంలో పరిష్కారించాలని సంబంధిత అధికారును ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజన్న రాజ్యాం జగనన్నతోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. పథకాల ఎంపికలో అర్హతే ప్రమాణికంగా తీసుకుని రాజకీయాలకు, కులాలకు, మతాలకు, వర్గాలకు, పార్టీలకు అతీతంగా అందిస్తున్నామన్నారు. మధ్యర్తుల ప్రమేయం లేకుండా సచివాలయ, వలంటీర్ వ్యవస్థలతో పథకాల ఫలాలను నేరుగా లబ్ధిదారుల ఖాతాలోనే జమ చేస్తున్నామన్నారు. రాబోయ్యే ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డికి పట్టంకటలని కోరారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కెవి రమణారెడ్డి, జెడ్పీటీసీ ఆలా ప్రభాకర్‌రెడ్డి, వైఎస్ ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, కల్లూరు సింగిల్ విండో చైర్మన్ శివశంకర్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కేశవరెడ్డి, కె.మార్కాపురం, సల్కాపురం సర్పంచ్‌లు గణమద్దిలేటి, బి.మద్దిలేటి, ఎంపీటీసీ మునిస్వామి, సత్యంరెడ్డి, వై.రామకృష్ణారెడ్డి, మస్తాన్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ మెరుగైన వైద్యం అందించాలి



పాణ్యం చెంచుకాలనీలో ఉపకేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఎఫ్‌డీపీ జగదీష్‌చంద్రారెడ్డి

పాణ్యం: ప్రతి ఇంటికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని నంద్యాల జిల్లా ఎఫ్‌డీపీ(ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్) అధికారి డాక్టర్ జగదీష్‌చంద్రారెడ్డి సూచించారు. పాణ్యంలోని చెంచుకాలనీ ఆరోగ్య ఉప కేంద్రాన్ని శనివారం ఆయన తనిఖీ చేశారు. ప్రజలు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా సిబ్బంది గర్భిణులను చైతన్య పరచాలని సూచించారు. ప్రతి గర్భిణికి అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ అందించాలని, రక్తహీనత లేకుండా చూడాలన్నారు. అత్యవసరమైతే 108 ద్వారా మెరుగైన చికిత్స కోసం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ గురుకుమార్, ఏఎన్ఎం పద్మావతి, ఆశా వర్కర్ సునంద తదితరులు పాల్గొన్నారు.

పనులను నాణ్యతాయుతంగా చేపట్టాలి

- పూడిచెర్లలో అదనపు గదులకు భూమి చేసిన ఎమ్మెల్యే



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని

ఓర్వకల్లు: పాఠశాల తరగతి గదుల నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టాలని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని పూడిచెర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.65 లక్షలతో మంజూరైన అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు హెచ్ఎం విజయలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యాభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత కల్పించారన్నారు. మనబడి నాడు–నేడు కార్యక్రమం ద్వారా అధిక మొత్తంలో నిధులను మంజూరు చేసి ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శివనాగప్రసాద్, ఎంఈఓ–2 ఓంకార్ యాదవ్, జెడ్పీటీసీ సభ్యులు రంగనాథ్‌గౌడు, పీఎంసీ చైర్మన్ చిన్న గోకారి, నాయకులు సూరరాజన్న, కాశన్నగారి పెద్ద గోకారి, కాశపోగు మణిగాంధీ లొద్దిపల్లె ప్రభాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాసవీమాతకు చీరాసారె

గడివేముల: మండల కేంద్రమైన గడివేములలోని శ్రీ వాసవీమాతకు మండల ఆర్యవైశ్యులు ఆషాఢ మాసం సందర్భంగా శనివారం చీరాసారె ను సమర్పించారు. మండల ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడు బొంతల మధుసూదనగుప్తా, ఉపాధ్యక్షుడు రాచమడుగు సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని భక్తులు తెల్లవారుజాము నుంచి దర్శించుకుని కుంకుమార్చన పూజలు చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం నాయకులు వెంకటేశ్వర్లు,గ్రంధి సురేష్‌కుమార్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిపై దాడి

కృష్ణగిరి: టి.గోకులపాడు గ్రామానికి చెందిన సూరిబాబుపై శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం రాత్రి ఇదే గ్రామంలోని రాముల దేవాలయం సమీపంలోని కట్ట మీద కూర్చుని ఉన్న బోగోలు పురుషోత్తంపై ఇదే సమయంలో సూరిబాబు మద్యం సేవించి కట్టేతో దాడి చేశాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

మహిళకు గాయాలు

నందవరం: మండల పరిధిలోని జోహారాపురం గ్రామంలో విద్యుత్ స్తంభాలు విరిగిపడి మహిళ లలితకు తీవ్ర రక్త గాయాలయ్యాయి. శనివారం గ్రామంలోని ఎంపీయూపీ స్కూల్ పక్కన ఉన్న కాలనీలో నాగిశేషిరెడ్డి ఇంటి వద్ద పాత విద్యుత్ స్తంభం ఉంది. దాని తొలగించాలనే ఉద్దేశంతో మూడు రోజుల క్రితం కొత్త విద్యుత్ స్తంభాన్ని పాతారు. అనంతరం విద్యుత్ కన్నెక్షన్ ఇచ్చారు. ఇంటి ముందు ఉన్న పాత విద్యుత్ స్తంభం విరిగి తీగలపై పడటంతో కొత్త స్తంభం విరిగి అక్కడే ఉన్న లలిత తలపై పడింది. దీంతో ఆమె తలకు తీవ్ర గాయమైంది. హుటాహుటిన ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు పరీక్షించి మెరుగైన చికిత్స కోసం వైద్యులు కర్నూలుకు రెఫర్ చేశారు.

క్రైస్తవులపై దాడులు అరికట్టండి



శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు

కర్నూలు (టౌన్): మణిపూర్‌లో క్రైస్తవులపై దాడులు అరికట్టాలని కోల్స్ సెంటీనియల్ తెలుగు బాప్టిస్టు చర్చి అధ్యక్షులు ప్రభుదాస్ డిమాండ్ చేశారు. శనివారం క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో నగరంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్‌లో కొందరు దుండగులు క్రైస్తవులపై దాడులు చేయడం, హింసాత్మక ఘటనలకు పాల్పడటం, చర్చిలను తగలబెట్టడం, భయభ్రాంతులకు గురిచేయడం అమానుషమన్నారు. కేంద్రం స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో కోల్స్ చర్చి సంఘం నాయకులు ఆర్ అనిల్ నాథ్ దానియేలు, రెవరెండ్ పాస్కల్ పాస్టర్, ఆర్.అనిల్‌కుమార్ సామేల్, జీవన్ రావు, వివిధ సంఘాలకు చెందిన పాస్టర్లు, మహిళలు పాల్గొన్నారు.

డీసీసీబీ ఓల్డ్‌టౌన్ బ్రాంచ్ పునఃప్రారంభం



బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న డీసీసీబీ చైర్‌పర్సన్ మహాలక్ష్మి

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లా సహకార కేంద్రబ్యాంకు ఓల్డ్ టౌన్ బ్రాంచ్‌ను శనివారం డీసీసీబీ చైర్‌పర్సన్ మహాలక్ష్మి పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రాంచ్ మొదటి అంతస్తులో ఉండటంతో ఖాతాదారులు ఇబ్బందులు పడేవారన్నారు. ఖాతాదారుల సౌలభ్యం కోసం గ్రౌండ్ ఫ్లోర్‌కు ఆధునీకరించి బ్రాంచ్ కార్యక్రమాలను మార్పు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ సీఈఓ రామాంజనేయులు, పాలకవర్గం సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకుడు రాజావిష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.